ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 23.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గుజరాత్, వడోదరలోని మహారాజా సాయాజీరావ్ విశ్వవిద్యాలయంలో ఈరోజు జరిగే 75వ వార్షిక స్నాతకోత్సవంలో పాల్గొంటారు.

2. భారత్ లో పన్నుల వ్యవస్థ కాగిత రహిత , వ్యక్తిగత విధానాల నుండి డేటా , డిజిటల్ ఆధారిత వ్యవస్థలుగా వేగంగా మార్పు చెందుతున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

3. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న రాజకీయ , ఆర్థిక, వాతావరణ సవాళ్లను అధిగమించడానికి గ్లోబల్ సౌత్ దేశాల మధ్య విస్తృత సహకారం అవసరమని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు.

4. జపాన్ లో జరుగుతున్న ఏషియన్ గేమ్స్‌లో మహిళల టీమ్ స్కీట్ షూటింగ్ విభాగం, పురుషుల సాఫ్ట్ టెన్నిస్ విభాగంలో భారత్ కాంస్య పతకాలు సాధించింది.

**PREZ-VADODARA**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు గుజరాత్‌లోని వడోదరలో పర్యటిస్తారు. మహారాజా సాయాజీరావ్ విశ్వవిద్యాలయం 75వ వార్షిక స్నాతకోత్సవ ముర్ము ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రధానం చేస్తారు. డిగ్రీ, పీజీ కోర్సుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్వర్ణ పతకాలను అందజేస్తారు. అనంతరం వడోదరలోని బ్రహ్మకుమారీస్ సంస్థకు చెందిన గ్లోబల్ స్పిరిచువల్ ప్యాలెస్ రిట్రీట్ సెంటర్ ను రాష్ట్రపతి ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ప్రపంచ నవీకరణ కోసం ఆధ్యాత్మిక మేల్కొలుపు ప్రాజెక్టును ప్రారంభిస్తారు.

NSD

**PM-AYURVEDA DAY**

ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఆయుర్వేదం అనేది కేవలం ఒక చికిత్స విధానం మాత్రమే కాదని, ఆరోగ్యకరమైన, సమతుల్యమైన జీవనశైలికి ఒక బలమైన మార్గమని మోదీ సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు.

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈరోజు ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం అనే ఇతివృత్తంతో 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఆయుర్వేద సంస్థలు, నిపుణులు ఈ వేడుకల్లో పాల్గొంటారు. ఆయుర్వేద రంగానికి చెందిన కీలక భాగస్వాములు ఒకచోట చేరి, విజ్ఞాన మార్పిడికి, భాగస్వామ్యానికి ఈ వేడుకలు వేదికగా నిలుస్తాయని మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**PM/OM BIRLA- DINKAR**

రాష్ట్రీయ కవి రామ్‌ధారి సింగ్ దింకర్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. ప్రజల్లో జాగృతిని నింపే దింకర్ ఉద్వేగభరితమైన కవితలు నేటికీ దేశ ప్రజల హృదయాల్లో వీరత్వాన్ని, ఉత్సాహాన్ని, ఆత్మగౌరవాన్ని నింపుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన రచనలు

సాహిత్యాన్ని సుసంపన్నం చేయడమే కాకుండా, మాతృభూమిపై భక్తిభావాన్ని కూడా పెంపొందిస్తాయని మోదీ అన్నారు.

అలాగే, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా రామ్‌ధారి సింగ్ దింకర్ కు నివాళులు అర్పించారు. హిందీ సాహిత్య గగనంలో దింకర్ స్థానం కేవలం ఒక గొప్ప కవిగా మాత్రమే కాదని, జాతి చైతన్యాన్ని, ప్రజాభావాలను, సామాజిక స్పృహను తన కలంతో అక్షరరూపం ఇచ్చిన సాహితీవేత్త అని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

NSD

**JAISHANKAR-GLOBAL-SOUTH-COUNTRIES**

న్యూయార్క్ లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సభ ఉన్నత స్థాయి సమావేశాల సందర్భంగా నిర్వహించిన 'గ్లోబల్ సౌత్' ప్రతినిధుల సమావేశంలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక సవాళ్లు, వాతావరణ మార్పుల ప్రభావాలు, అంతర్జాతీయ వ్యవస్థ ఎదుర్కొంటున్న ఒత్తిళ్లను అధిగమించడానికి గ్లోబల్ సౌత్ దేశాల మధ్య విస్తృత సహకారం అవసరమని అన్నారు. సరఫరా వ్యవస్థలలో అడ్డంకులు, ఆర్థిక సవాళ్లు, కనెక్టివిటీ సమస్యలను సమిష్టిగా ఎదుర్కోవాలని సూచించారు.

**S/B – JAISHANKAR**

ఈ సమావేశంలో భాగంగా జరిగిన 'ఇండియా - సెల్యాక్' విదేశాంగ మంత్రుల సమావేశంలో మాట్లాడిన డాక్టర్ జైశంకర్... లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాల కూటమితో భారత్‌కు ఉన్న ఆర్థిక, అభివృద్ధి భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం భారత్, సెల్యాక్ దేశాల మధ్య వార్షిక వాణిజ్యం 50 బిలియన్ అమెరికన్ డాలర్ల మార్కును దాటిందని వెల్లడించారు.

**S/B - JAISHANKAR ON CELAC**

NSD

**NIRMALA SITHARAMAN**

పన్నుల వ్యవస్థ కాగిత రహిత, వ్యక్తిగత విధానాల నుండి డేటా, డిజిటల్ ఆధారిత వ్యవస్థలుగా వేగంగా మార్పు చెందు తున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

న్యూఢిల్లీలో ప్రారంభమైన 'బ్రిక్స్ పన్నుల విభాగాల అధిపతుల సమావేశం'లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఫేస్‌లెస్ అసెస్‌మెంట్, ప్రీ-ఫిల్డ్ ఐటీ రిటర్న్లు, రియల్ టైమ్ ఇన్‌వాయిస్ ఆథెంటికేషన్, AI ఆధారిత పన్ను చెల్లింపుదారుల సహాయక వ్యవస్థల్లో భారత్ సాధించిన విజయాలు బ్రిక్స్ భాగస్వామ్య దేశాలలో ఆసక్తిని రేకెత్తించాయని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం బ్రిక్స్ పన్నుల విభాగం ప్రధానంగా సాంకేతికత, పరిపాలన, ప్రజలు అనే మూడు అంశాలపై దృష్టి సారించిందని వివరించారు.

**BYTE - NIRMALA SITHARAMAN**

NSD

**NADDA - AYUSHMAN BHARAT**

ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన దేశ వ్యాప్తంగా కోట్లాది మందికి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తోందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు. ఈ పథకం ప్రారంభమై 8 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, దేశంలోని కుటుంబాలకు నాణ్యమైన వైద్యం, ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని చేపట్టామని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన ఈ ఆరోగ్య బీమా పథకం 60 కోట్లకు పైగా ప్రజలకు రక్షణ కల్పిస్తోందని నడ్డా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దూరదృష్టితో కూడిన మార్గదర్శకత్వంలో, అందరికీ అందుబాటులో ఉండే, చౌకైన, సమగ్రమైన ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఏ ఒక్క పౌరుడూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోనకుండా, ప్రతి ఒక్కరూ నాణ్యమైన వైద్య సేవలను పొందేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని నడ్డా తెలిపారు.

NSD

**PIYUSH GOYAL**

వ్యాపారులకు ప్రభుత్వ సేవలను మరింత వేగంగా , సులభంగా అందించేందుకు నగరాల్లో 'ఇంటిగ్రేటెడ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫీసెస్' ఏర్పాటు చేస్తామని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. వేర్వేరు ప్రభుత్వ విభాగాలు , ఏజెన్సీల చుట్టూ తిరిగే పనిలేకుండా సింగిల్ విండో విధానంలో అన్ని సేవలను ఒకే చోట అందించడమే దీని ప్రధాన లక్ష్యమని అన్నా రు. ఎగుమతులను ప్రోత్సహించేందుకు భౌతిక , డిజిటల్ వ్యవస్థలను

బలోపేతం చేస్తున్నామని పియూష్ గోయల్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఎగుమతిదారులకు అవసరమైన ఉత్పత్తి ఆధారిత సమాచారం, HSN కోడ్‌లు, సుంకాలు, ఉచిత వాణిజ్య ఒప్పందాల అవకాశాలు, కృత్రిమ మేధ సేవలను అందించడానికి 'ట్రేడ్ కనెక్ట్' అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.

**NSD**

**US PRESIDENT DONALD TRUMP**

'భారత్-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడార్' ప్రాజెక్టుకు తమ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు . న్యూయార్క్ లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల సందర్భంగా గల్ఫ్ సహకార మండలి , అరబ్ దేశాల అధినేతలతో సమావేశం అయ్యారు. పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధం తీవ్రతరమై దాడులు జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో... మధ్యప్రాచ్య ఇంధన మౌలిక వసతులను ఇరాన్ చెక్‌పాయింట్లు, నియంత్రణల నుంచి తప్పించాల్సిన అవసరం ఉందని ట్రంప్ ఉద్ఘాటించారు.

NSD

**ODISHA: DEEP DEPRESSION**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాల వైపు వేగంగా దూసుకొస్తోంది. దీని ప్రభావంతో ఒడిశాలోని పలు దక్షిణ, తీరప్రాంత జిల్లాల్లో ఈ ఉదయం నుంచే ఈదురుగాలులతో కూడిన ఈ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ తీవ్ర వాయుగుండం ఈరాత్రికి తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. వాయుగుండం తీరం దాటే సమయంలో వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో ఒడిశా ప్రభుత్వం ముందస్తు విపత్తు నిర్వహణ చర్యలను తీవ్రతరం చేసింది.

NSD

**IMD WEATHER**

తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, కోస్తాంధ్ర, ఒడిశా రాష్ట్రాల్లో ఈరోజు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే అరుణాచల్ ప్రదేశ్ , అస్సాం, మేఘాలయ, సిక్కిం, బీహార్, జార్ఖండ్, కర్ణాటక, కేరళ, మాహే, కొంకణ్, గోవా, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. మధ్యప్రదేశ్ ,

నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, రాయలసీమ ప్రాంతాల్లో మెరుపులు , ఉరుములతో కూడిన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

NSD

**DAY ASIAN GAMES -4th Day**

జపాన్ లో జరుగుతున్న ఏషియన్ గేమ్స్‌లో భారత్ మహిళల టీమ్ స్కీట్ షూటింగ్ ఈవెంట్‌లో మహేశ్వరి సింగ్, పరినాజ్ ధాలివాల్, రైజా ధిల్లాన్ త్రయం కాంస్య పతకం సాధించింది.

పురుషుల సాఫ్ట్ టెన్నిస్ విభాగంలో భారత క్రీడాకారుడు జై మీనా కాంస్య పతకం సాధించారు. ఈరోజు జరిగిన సెమీఫైనల్ మ్యాచ్ లో జై మీనా 2-4 తేడాతో జపాన్‌కు చెందిన టకుయా కురోసాకా చేతిలో ఓటమి పాలై కాంస్యంతో సరిపెట్టుకున్నారు.

పతకాలు సాధించిన క్రీడాకారులందరికీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మరోవైపు, రోయింగ్‌లో బాల్‌రాజ్ పన్వర్, సత్నామ్ సింగ్ - సల్మాన్ ఖాన్ జోడీ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

బాక్సింగ్‌లో జాదుమణి సింగ్, సాక్షి చౌదరి ప్రీ-క్వార్టర్స్‌కు ప్రవేశించారు. పురుషుల బ్యాడ్మింటన్ సెమీఫైనల్, మహిళల ఉషు, హాకీ మ్యాచ్‌లు ఈరోజు జరగనున్నాయి.

NSD

**TRIPTI::DIVYA MP-I 23.09.2026**
**PREZ VADODARA**

President Droupadi Murmu will grace the 75th annual convocation ceremony of the Maharaja Sayajirao University at Vadodara today. She will also launch Brahma Kumaris' campaign and inaugurate the 'Global Spiritual Palace' at Vadodara. More from our correspondence.

**(V/C-MAYUR SOLANKI)**

***In the 75th convocation ceremony, President Murmu will confer degrees to over 12 thousand 600 students. This includes 6 thousand 713 from the Faculty of Commerce and one thousand 102 from the Faculty of Technology and Engineering. During the***

***ceremony, a total of 201 gold medals will be awarded to 160 students for their academic achievements in undergraduate and postgraduate courses. After that, The President will inaugurate the Global Spiritual Palace Retreat Centre of Brahma Kumaris in Vadodara. During the programme, the President will also inaugurate the "Spiritual Awakening for World Renewal" project and will virtually launch the 'Youth for Viksit Bharat: Awakening Inner Strength for Nation Building' campaign. Gujarat Governor Acharya Devvrat and Chief Minister Bhupendra Patel will be present on the occasion. Mayur Solanki Akashvani News Vadodara.***

**<><><>CB/MAYUR SOLANKI/VADODARA/MAIL/0438**

**TRIPTI MP-I 23.09.2026**
**PM- DINKAR**

Prime Minister Narendra Modi has paid tributes to the National Poet Ramdhari Singh Dinkar on his birth anniversary today. In a social media post, the Prime Minister said that Mr Dinkar's fiery poems, brimming with the sentiments of public awakening and national pride continue to infuse valor, vigor and self-respect into the hearts of the countrymen even today. Mr Modi added that his works not only enrich literature but also inspire devotion to the motherland. The Prime Minister said that Mr Dinkar's towering personality and timeless creations will guide generations of Indians for ages to come.

**<<>> SHIVANG/0817**

**TRIPTI MP-I 23.09.2026**
**BIRLA- DINKAR**

Lok Sabha Speaker Om Birla has paid tributes to the National Poet Ramdhari Singh Dinkar on his birth anniversary today. In a social media post, the Lok Sabha Speaker said, in the firmament of Hindi literature, Mr Dinkar's place is not merely as a great poet but as a litterateur whose pen gave voice to the nation's consciousness, public sentiments, and social concerns. Mr Birla said that Dinkar's timeless works including Rashmirathi, Kurukshetra, Urvashi, Renuka and Four Chapters of Indian Culture have enriched Hindi literature and offered a fresh perspective on Indian society and national thought. He added that Mr Dinkar's immortal literary legacy will continue to inspire Indian literature and national reflection.

**<<>> SHIVANG/0713**

**TRIPTI MP-I 23.09.2026**

**PM-AYURVEDA DAY**

Prime Minister Narendra Modi has extended his greetings to the citizens on the occasion of Ayurveda Day today. In a social media post, Mr Modi said that Ayurveda is not merely a method of treatment, but a powerful means of a healthy and balanced lifestyle. The Prime Minister called upon people to resolve to embrace this rich heritage more firmly.

**SHIVANG/0738**

**BISHAL DP-I 23.09.2026**

**NADDA - AYUSHMAN BHARAT**

Union Health and Family Welfare Minister Jagat Prakash Nadda today said that the Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojna scheme has transformed healthcare access for millions across the country. On the 8th anniversary of the scheme, Mr Nadda said, that the scheme is turning the promise of quality healthcare and financial protection into a reality for families across the country. Nadda also said that the scheme is covering more than half a billion people across the country. In a social media post, he emphasized that the world's largest Health Assurance Scheme has covered more than sixty crore people. The Minister further said that guided by the vision of Prime Minister Narendra Modi, the Government remains steadfast in its commitment to strengthen an accessible, affordable and inclusive healthcare system. He added that the Government is also ensuring that every citizen can access quality healthcare with dignity and without financial hardship.

**<><>SAMARTH/DIPENDRA/0955 HRS**

**TRIPTI MP-I 23.09.2026**

**IMD- WEATHER**

Indian Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall with isolated extremely heavy rainfall over Chhattisgarh, Coastal Andhra Pradesh, Odisha and Telangana today. The weather agency has predicted heavy rainfall over Arunachal Pradesh, Assam, Meghalaya, Sikkim, Bihar, Jharkhand, Interior Karnataka, Kerala, Mahe, Konkan, Goa, Maharashtra and West Bengal. Thunderstorm accompanied with lightning may prevail over Madhya Pradesh, Nagaland, Manipur, Mizoram, Tripura and Rayalaseema today.

**SHIVANG/0654**

**BISHAL DP-I 23.09.2026**

**NIRMALA SITHARAMAN**

Union Finance Minister Nirmala Sitharaman has said tax administrations are moving from paper-based and relationship-dependent processes to data-driven and digitally mediated systems. Addressing the inaugural session of the BRICS Tax Heads meeting in New Delhi today, Ms Sitharaman said that India's experience with faceless assessment, pre-filled returns, real-time invoice authentication and AI-enabled taxpayer assistance has generated interest among BRICS partners. The Minister identified three broad areas emerging from the BRICS tax track this year, which is technology, administration and people.

**(Byte - Nirmala Sitharaman)**

The Minister highlighted that this meeting will look at the Scoping Documents for two new Working Groups - on International Taxation and Transfer Pricing, and on Revenue Statistics.

<><>DIPENDRA/1059

**BISHAL DP-II 23.09.2026**

**DAY ASIAN GAMES**

India’s Jay Meena has won a historic bronze medal in men’s soft tennis at the Asian Games in Nagoya. Meena lost 2-4 to Japan’s Takuya Kurosaka in the semifinal today. He had assured India of its first-ever Asian Games medal in soft tennis after defeating Sherwin Nuguit of the Philippines 4-3 in a thrilling quarterfinal. This is Meena’s third Asian Games appearance. He had earlier represented India at the Jakarta and Hangzhou Games.

**<><><>SHIWAM/IANS/1145 HRS**

**BISHAL : GOPAL DP-I 23.09.2026**

**ODISHA : DEEP DEPRESSION**

A deep depression over the Bay of Bengal is approaching the North Andhra Pradesh-South Odisha coast, bringing intense weather to Odisha. Several southern and coastal districts are witnessing heavy rain, with the system expected to cross the coast tonight. The Odisha Government has intensified disaster preparedness as the weather system threatens flooding, waterlogging and landslides.

**<><><>PRAKASH DASH/BHUBANESWAR/MAIL/1121HRS**

US President Donald Trump has said his administration strongly supports the India-Middle East-Europe Economic Corridor. He said, there is a need to shift Middle East energy infrastructure away from Iranian checkpoints amid multiple strikes on West Asian countries during the war. President Trump made the remarks while addressing a meeting with Gulf Cooperation Council and Arab leaders on the sidelines of the UN General Assembly in New York yesterday.

External Affairs Minister Dr S Jaishankar has called for greater cooperation among Global South countries to address rising geopolitical tensions, economic challenges, climate shocks and pressures on the multilateral system. The Minister was addressing the meeting of Global South Countries on the sidelines of the 81st UN General Assembly in New York yesterday. He said Global South countries should work together to address key challenges, including supply chain, finance and connectivity bottlenecks.

**[S/B - JAISHANKAR - 16 SECS]**

Addressing the India-CELAC Foreign Ministers' Meeting during the UN High-Level Week 2026 in New York, the External Affairs Minister called for stronger economic and development partnerships between India and the Community of Latin American and Caribbean States (CELAC). He said, India-CELAC trade has now crossed 50 billion US dollars annually.

**[S/B - JAISHANKAR ON CELAC - 20 SECS]**

**TRIPTI** **DP-II** **23.09.2026**

**DAY ASIAN GAMES -4th Day**

At the Asian Games, the Indian trio of Maheshwari Singh, Parinaaz Dhaliwal and Raiza Dhillon secured the bronze medal in the women's team skeet shooting event at the Aichi-Nagoya, taking country's overall medal tally on Day 4 to eight. In another feat, Jay Meena made history in soft tennis, assuring country its first-ever medal in the sport. Jay has advanced to the semifinals, defeating Sherwin Nuguit of the Philippines 4-3 in a closely fought quarterfinal. In shooting, Double Olympic medallist Manu Bhaker has qualified for the final of women's 10-metre air pistol event. She finished third in the qualification round. However, the trio of Manu, Suruchi Singh and Esha Singh failed to qualify in the team event.

Indian swimmer Beniston Benedicton has qualified for the final of the men's 100-metre butterfly event. He finished ninth overall in the heats to secure his place in the final which will be held at 1:38 PM today.

In rowing at the Asian Games, Balraj Panwar has qualified for the final of the men's singles sculls event. He finished third in his heat with a timing of 6 minutes 52.84 seconds and was fourth overall across the two heats. The final will be held tomorrow. India have also secured final berth in the men's double sculls event. Satnam Singh and Salman Khan finished second in their heat, clocking 6 minutes 15.63 seconds. They finished fourth overall across the two heats and advanced to the final.

In canoeing, the Indian Men's Kayak Four team has qualified for the Final A. The Indian team finished third in the heats, clocking 1 minute 29.447 seconds to secure a place in the final. In Sepaktakraw, Indian Men's Regu team defeated Philippines, 2-nil in the opening Group B match, registering 15-7, 15-10 win.

Weightlifter Mirabai Chanu will take part in the women's 49-kilogram final. The match is scheduled to begin at 10 AM. She will be aiming for her first Asian Games medal after finishing fourth at the Hangzhou Games in 2023.

India is already assured of medals in Men's badminton and Women's Wushu. The Men's badminton team will take on China in the semi-final today, after defeating Japan in the quarter-final yesterday. The match is schduled to begin at 11:30 AM. In Wushu, Roshibina Devi will face Indonesia's Thania Kusumaningtyas in the women's 60-kilogram Sanda semi-final at 2:50 PM. India's skeet shooters Anantjeet Singh Naruka, Bhavtegh Singh Gill and

Mairaj Ahmad Khan will be in action on the final day of qualification. In Hockey, the Indian Women's Team will face Thailand in their third Pool B match this morning. The match will begin 11:30 AM.

Indian Men’s and Women’s kabaddi teams will also continue their group-stage campaigns. Yesterday, the Indian women’s cricket team clinched country's first gold medal of the Games, defeating Sri Lanka by 147 runs in the final. The victory took India’s medal tally to seven. In Boxing, Jadumani Singh advanced to the pre-quarterfinals in the Men’s 55-kilogram category, while Sakshi Chaudhary also progressed to the pre-quarterfinals.

<><><>**SWATI/NET/CB/0842**